భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

7, ఫిబ్రవరి 2026, శనివారం | భారత్ సమాచార్

# కిష్టారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి తుప్రాన్ పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దీపక్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, వార్డు ఇంచార్జి తాడూరి కిష్టారెడ్డి ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిష్టారెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థి దీపక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో యువత స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు కైవసం చేసుకుని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు.